సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

బుధవారం : 24 : జనవరి : 2024



అంకితభావంతో పనిచేయండి

అంకిత భావంతో పనిచేసి ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని డీపీటీఓ మధుసూదన్ డ్రైవర్లకు సూచించారు. 10లో



టమాట కిలో రూ.16

కక్కలపల్లి మండీలో మంగళవారం కిలో టమాట గరిష్ట ధర రూ.16 పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.12 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
34.2°/15.4°

జిల్లాలో మంగళవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి వాతావరణం కొనసాగింది. గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయం దిశగా గాలి వీచింది.

సీఎం సభకు తరలివచ్చిన అశేష జనం

- థ్యాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులతో మహిళల స్వాగతం
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మహిళా సాధికారత



ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సొమ్ము విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు తరలివచ్చిన అశేష జనవాహినినుద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఉరవకొండలో నీరాజనం

అనంతపురం ఎడ్యుకేషన్/ఉరవకొండ: 'ఆసరా'గా నిలిచిన జగనన్నకు అక్కచెల్లెమ్మలు నీరాజనం పలికారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వారితో ఉరవకొండ జనసంద్రాన్ని తలపించింది. 'వైఎస్సార్ ఆసరా' ద్వారా ఆర్థికసాయమందించి రుణ విముక్తుల్ని చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉరవకొండలో మంగళవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు విడుదల చేసే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సీఎం జగన్ హాజరయ్యారు. తొలుత ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో హెలికాప్టర్ నుంచి దిగిన సీఎం అనంతపురం బైపాస్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి వద్దకు బస్సులో బయల్దేరారు. రోడ్డుకిరువైపులా ఉన్న అశేష జనవాహినికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. సభాస్థలి వద్ద మహిళలు పూల వర్షం కురిపిస్తూ 'థ్యాంక్యూ సీఎం సార్' అంటూ నీరాజనం పలికారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న సాదర స్వాగతం పలికారు. సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు కల్గిన లబ్ధిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సభలో సీఎం మాట్లాడుతూ టీడీపీ హయాంలో డిఫాల్టర్లుగా ముద్ర వడిన స్వయం సహాయక సంఘాలకు తాము అధికారంలోకి వచ్చాక ఆర్థిక చేయూతనందించి బలోపేతం చేశామన్నారు. సంఘాలే బ్యాంకులుగా, సభ్యులే బ్యాంకర్లుగా ఎదిగేలా తోడ్పాటునందించామన్నారు.

సాధికారత వైపు మహిళల అడుగులు

సమాజంలో సగభాగమైన మహిళల ఆర్థిక సాధికారతకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని కలెక్టర్ గౌతమి తెలిపారు. వైఎస్సార్ ఆసరాతో పాటు వైఎస్సార్ సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన లాంటి పథకాల నిధులను నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ల పట్టాలు, గర్భిణులు, బాలింతల కోసం సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలను చేపట్టి అక్కచెల్లెమ్మల హృదయాల్లో సోదరస్థానంలో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4వ విడతలో 78,94,169 మంది స్వయం సహాయక సంఘం సభ్యులైన మహిళలకు రూ.6,394.83 కోట్లు, అందులో అనంతపురం జిల్లాలో 31,306 సంఘాలలోని 3,08,150 మంది సభ్యులకు రూ.236.94 కోట్లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాలకు జమ చేశారన్నారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్‌ను సీఎం చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేక జ్ఞాపికను ముఖ్యమంత్రికి కలెక్టర్ అందజేశారు. వైఎస్సార్ చేనేత విభాగం తరఫున మాజీ ఎంపీపీ చంద్రమ్మ, చంద్రమౌళి, నాగభూషణం, నిమ్మల రమణ, నేసే కోదండరామ్, చెంగలమహేష్‌లు సీఎం జగన్‌కు చేనేత మగ్గం నమూనాను బహూకరించారు. కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీచరణ్, ముత్యాలనాయుడు, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, హిందూపురం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శాంత, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, యాదవ, రజక కార్పొరేషన్ల చైర్మన్లు హరీష్‌యాదవ్, మీసాల రంగన్న, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి పాల్గొన్నారు.



సభకు తరలివచ్చిన మహిళలు



సభ వద్దకు చేరుకుంటున్న జనవాహిని

సీఎం పర్యటన సాగిందిలా...

- ముఖ్యమంత్రి జగన్ మంగళవారం ఉదయం 10.54 గంటలకు హెలికాప్టర్‌లో ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- 11.10 గంటలకు బహిరంగ సభా వేదిక వద్దకు బస్సులో బయలు దేరారు.
- 11.40 గంటలకు అనంతపురం బైపాస్‌లోని సభా వేదిక వద్దకు చేరుకున్నారు.
- 12.50 గంటలకు సభా వేదిక నుంచి ప్రసంగించారు.
- 1.20 గంటలకు సభ ముగించుకుని బస్సులో హెలిప్యాడ్ వద్దకు బయల్దేరారు
- సాయంత్రం 4.10 గంటలకు హెలికాప్టర్‌లో పుట్టపర్తికి బయల్దేరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన వజ్ర భాస్కర్‌రెడ్డి

కదిరి అర్బన్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డి వైఎస్సార్ సీపీలో చేరారు. మంగళవారం పుట్టపర్తిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్ర భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ. జగనన్న పాలనలో అందరికీ మేలు జరిగిందన్నారు. పార్టీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామ గ్రామానా పర్యటించి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. కదిరిలో మరోసారి వైఎస్సార్ జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం కదిరిలో వజ్ర భాస్కర్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో 50 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. అంతకు మునుపు మంత్రి ఎన్‌జీఓ కాలనీలో నివాసం ఉంటున్న ఏపీపీఎస్సీ సభ్యుడు జీవీ సుధాకర్‌రెడ్డి ఇంటికి వెళ్లి పలకరించారు.



సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరుతున్న వజ్ర భాస్కర్‌రెడ్డి, చిత్రంలో బీఎస్ మక్బూల్ అహ్మద్



కదిరిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

'గణతంత్ర' వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

పుట్టపర్తి అర్బన్: అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈనెల 26న నిర్వహించే 'గణతంత్ర' వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేసీ అభిషేక్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. వివిధ శాఖలకు కేటాయించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండును సిద్ధం చేయాలన్నారు. గణతంత్ర స్ఫూర్తిని చాటాలా సాంస్కృతిక ప్రదర్శనలు, ఆకట్టుకునేలా సంక్షేమ పథకాల స్టాళ్లు, శకటాల ప్రదర్శనలు ఉండాలన్నారు. అలాగే ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ , అన్ని శాఖల అధికారులు ఉన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న జేసీ అభిషేక్‌కుమార్

స్ట్రాంగ్ రూం పరిశీలన



పోలింగ్ కేంద్రాల మ్యాప్ పరిశీలిస్తున్న కలెక్టర్

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంను మంగళవారం కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించారు. అనంతరం ఆయన పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అపూర్వభరత్‌తో పాటు స్థానిక రెవెన్యూ అధికారులతో కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి 'ఆసరా'

- ఖాతాల్లోకి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు
- జిల్లాలో 2,77,571 మందికి రూ.215.63 కోట్ల లబ్ధి
- మెగా చెక్కు అందజేసిన కలెక్టర్ అరుణ్‌బాబు



లబ్ధిదారులకు 'వైఎస్సార్ ఆసరా' మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ప్రజాప్రతినిధులు

పుట్టపర్తి అర్బన్: స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థికాభివృద్ధికి 'వైఎస్సార్ ఆసరా' పథకం తోడ్పాటునిస్తోందని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా నాలుగో ఏడాది 'వైఎస్సార్ ఆసరా' నిధులు విడుదల చేశారన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో జరిగిన సభలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంప్యూటర్‌లో బటన్ నొక్కి 'వైఎస్సార్ ఆసరా' నాలుగో విడత ఆర్థిక సహాయాన్ని అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి, 'పుడా' చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, మెప్మా డీఎంసీ రాములు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని ముఖ్యమంత్రి సభను వీక్షించారు. అనంతరం జిల్లాలోని 28,127 పొదుపు సంఘాల్లోని 2,77,571 మంది సభ్యులకు రూ.215.63 కోట్ల లబ్ధికి సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ప్రజాప్రతినిధులు అందజేశారు.

నాలుగేళ్లలో రూ.863.66 కోట్ల లబ్ధి

'వైఎస్సార్ ఆసరా' పథకం కింద జిల్లాలోని లబ్ధిదారులకు నాలుగేళ్లలో రూ.863.66 కోట్ల లబ్ధి చేకూరిందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. మెగా చెక్కు పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆసరా పథకం వల్ల మహిళా సంఘాలతో పాటు ఆయా సంఘాల్లోని సభ్యుల కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగు పడుతోందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలన్నారు.

నయవంచనకు ప్రతి రూపం చంద్రబాబు

ఎన్నికల సమయంలో అలవిగాని హామీలిచ్చి అందరినీ మోసం చేసే చంద్రబాబు నయవంచనకు ప్రతిరూపమని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు అవుటాల రమణారెడ్డి, 'పుడా' చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి అన్నారు. గతంలో పొదుపు సంఘాల రుణాలన్నీ మాఫీ చేస్తానని చంద్రబాబు చెప్పడంతో ఆయన్ను నమ్మిన మహిళా సంఘాల సభ్యులు కంతులు చెల్లించకపోవడంతో బ్యాంకుల నుంచి నోటీసులు వచ్చాయన్నారు. చివరకు బంగారు తాకట్టుపెట్టి కంతులన్నీ చెల్లించాల్సి వచ్చిందన్నారు. డ్వాక్రా రుణమాఫీతో పాటు రైతు రుణమాఫీ ఎగ్గొట్టి నయవంచన చేశారన్నారు. ప్రస్తుతం ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడో ప్రశ్నించాలన్నారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల హామీలు 100 శాతం అమలు చేయడంతో రాష్ట్ర ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ఆయన రుణాన్ని ఓటుతో తీర్చుకుంటామన్నారు.

వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధి ఇలా

తేదీ	సంఘాల సంఖ్య	కలిగిన లబ్ధి (రూ.కోట్లు)
11-09-2020	27,941	214.37
07-10-2021	28,071	217.11
25-03-2023	28,127	216.55
23-01-2024	28,127	215.63

ఊరూవాడా..విజయ సంకల్పం

- 'వైఎస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర'కు విశేష స్పందన
- గ్రామగ్రామాన హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు
- అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టాలని పిలుపు



పాదయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వెంట నడుస్తున్న ప్రజలు



ఎమ్మెల్యేకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

అమడగూరు: ఊరువాడ ఏకమైంది. రైతు సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వెంట కదిలింది. అడుగులో అడుగు వేస్తూ అండగా ఉంటామని ప్రజానీకం మద్దతు తెలిపింది. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను కృష్ణా జలాలతో నింపే పనులకు శ్రీకారం చుడుతూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేపట్టిన 'డాక్టర్ వైఎస్సార్ రైతు విజయ సంకల్ప యాత్ర' ఐదో రోజు మంగళవారం కొనసాగింది. ఓడీచెరువు మండలంలోని బాలప్పగారిపల్లిలో పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చల్లావారిపల్లి, అచ్చామియాపల్లి క్రాస్, కాటంరెడ్డిపల్లి, కమ్మవారిపల్లి, బొమ్మిరెడ్డి చెరువు, కొండకమర్ల, నవాబుకోట, పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని సాతర్లపల్లి, గంగిరెడ్డిపల్లి తండా వరకూ కొనసాగించారు. 10 గ్రామాల మీదుగా సుమారు 18 కి.మీ మేర పాదయాత్ర సాగింది. ప్రతి గ్రామంలోనూ మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పట్టారు.

పాలకులం కాదు...సేవకులం

తాము పాలకులం కాదని, ప్రజా సేవకులమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. కొండకమర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అపద్ధపు హామీలతో 2014 లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ, ప్రజా సొమ్మును లూటీ చేశారని విమర్శించారు. ఇక మూడు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన పల్లె రఘునాథరెడ్డి ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తున్నందున మళ్లీ ఓట్లకోసం ఇళ్ల వద్దకు వస్తారని తగిన రీతిలో బుద్ధి చెప్పి పంపాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్న ఉంటేనే ప్రస్తుతం అమలవుతున్న పథకాలతో పాటుగా మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తాయని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత పథకాలతో అన్ని వర్గాల సంతోషంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆరు మండలాల్లో ఏళ్ల తరబడి కనీసం రోడ్లు లేని గ్రామాలెన్నో ఉండేవన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక 10 ఇళ్లు ఉన్న గ్రామాలకూ తారు రోడ్లు, సీసీరోడ్లు వేయించామన్నారు. అలాగే నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని నింపితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. మన అభ్యర్థనను మన్నించి మన ప్రాంతానికి నిధులు, నీటిని కేటాయించిన జగనన్నకు అందరం అండగా నిలవాలని, సార్వత్రిక ఎన్నికల్లో పుట్టపర్తిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడానికి చిత్తశుద్ధితో పని చేద్దామని పిలుపునిచ్చారు. పాదయాత్రలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదర్‌రెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షామీర్ బాషా, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆనంద్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సర్పంచ్ జగన్‌మోహన్ చౌదరి, వెంకటేష్ ప్రసాద్ స్వామి, గోవర్దన్‌రెడ్డి, వెంకటరంగారెడ్డి, అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

కదిరిలో హ్యాట్రిక్ సాధిద్దాం

● మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



డాక్టర్ బత్తల హరిప్రసాద్ నివాసంలో మంత్రి పెద్దిరెడ్డి, తదితరులు

కదిరి అర్బన్: 'ఈ మూడు నెలలు కష్టపడి, కదిరిలో ముచ్చటగా మూడోసారి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించుకుందాం' అని పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ రాయలసీమ జిల్లాల కో–ఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్, పార్టీ పరిశీలకుడు కొండేటి నాగభూషణం, సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, నాయకుడు వజ్రభాస్కర్‌రెడ్డితో కలసి మంగళవారం ఆయన కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఇంటిని సందర్శించారు. మోకాలి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణను పరామర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవ్యక్తి సంతోషంగా ఉన్నాడంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే కారణమన్నారు. కదిరి నియోజకవర్గంలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేసి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అంతకుముందు టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. పట్టణానికి చెందిన పలువురు బలిజ సంఘం నాయకులు మంత్రి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఫర్హానా ఫయాజ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు కులశేఖరరెడ్డి, సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, పార్టీ లీగల్ సెల్ జోనల్ అధ్యక్షుడు లింగాల లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన బలిజ సంఘం నాయకులతో మంత్రి పెద్దిరెడ్డి

ముగిసిన సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం అగ్రికల్చర్: విలేజ్ అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్ఏ) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా తొలివిడతగా అర్హత పొందిన 206 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారం ముగిసింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి స్థానిక పశుశాఖ జేడీ కార్యాలయంలో రెండు జిల్లాల జేడీలు డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం, డాక్టర్ శుభదాస్ సమక్షంలో అభ్యర్థుల సర్టిఫికెట్లను డీడీలు డాక్టర్ వై.రమేష్‌రెడ్డి, డాక్టర్ సత్యరాజ్, డాక్టర్ టి.సుధాకర్ నేతృత్వంలోని నాలుగు బృందాలు నిశితంగా పరిశీలించాయి.



↑ వేదికపై సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు

జన తరంగం కదిలొచ్చి..



ఈల వేసి..: సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో మహిళలు



దేశంలోనే ఎక్కడా లేని విధంగా అర్హతే ప్రామాణికంగా లబ్ధి చేకూర్చారు. అక్కచెల్లెమ్మలకు పట్టాలివ్వడమే కాకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంటికే వచ్చి చిరునవ్వుతో పింఛన్ అందించేలా చర్యలు తీసుకున్నారు. చిరువ్యాపారాలకు అండగా నిలిచారు. ఒకరేమిటి.. పథకాలతో అన్ని వర్గాలకు చేయూత అందించారు. సంక్షేమ రథాన్ని పరుగులెత్తించారు. మరి అలాంటి గొప్ప వ్యక్తి స్వయంగా తమ ప్రాంతానికే వస్తే.. ఇంకేముంది జన తరంగం కదిలొచ్చింది. మనసున్న మారాజును చూసి మురిసిపోయింది. అడుగడుగునా జేజేలు పలికింది. ఉరవకొండలో మంగళవారం జరిగిన 'వైఎస్సార్ ఆసరా' చివరి విడత నగదు జమ చేసే బృహత్తర కార్యక్రమానికి ప్రజలు తరలివచ్చారు. జగన్నినాదాలతో హోరెత్తించారు. – సాక్షి బృందం



మీరే ప్రేరణ..: దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి నమస్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్



నమస్తే జగనన్నా.. : బాలుడి ఉత్సాహం



అభిమానం.. పూలపానుపై: సీఎం ప్రయాణిస్తున్న బస్సుపై పూలవర్షం



మేమంతా నీవెంటే..: సీఎం సభకు ప్లకార్డులతో హాజరైన మహిళలు

సీఎంకు ఘన స్వాగతం

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాలకు 'వైఎస్సార్ ఆసరా' కింద నాలుగో విడత కింద నిధులు విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం ఆయన గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు మిథున్ రెడ్డి, గోరంట్ల మాధవ్, కలెక్టర్ అరుణ్‌బాబు, జేసీ అభిషేక్ కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తిప్పేస్వామి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, హిందూపురం, మడకశిర నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్తలు దీపిక, వీరలక్కప్ప, ఏపీ ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ తదితరులు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం సీఎం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉరవకొండ బయలుదేరి వెళ్లారు. తిరిగి సాయంత్రం 4.40 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీలు మిథున్‌రెడ్డి, ఎంపీ మాధవ్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ తదితరులు వీడ్కోలు పలికారు.



సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, హిందూపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త శాంత



స్వాగతం పలుకుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



సీఎంతో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి





ముఖ్యమంత్రితో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ







↑ కలెక్టర్ అరుణ్‌బాబు
ఎస్పీ మాధవరెడ్డి
జేసీ అభిషేక్ కుమార్



ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



సీఎం జగన్‌తో ఎమ్మెల్సీ మంగమ్మ





హిందూపురం, మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తలు దీపిక, ఈరలక్కప్ప

మారెమ్మ ఆలయంలో చోరీ

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం అప్పవాండ్లపల్లిలో వెలసిన మారెమ్మ ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు చొరబడి వెండి, బంగారు ఆభరణాలు అపహరించుకెళ్లారు. పోలీసులు తెలిపిన మేరకు...సోమవారం అర్ధరాత్రి గ్రామంలో అందరూ నిద్రపోయిన తర్వాత ఆలయంలోకి చొరబడిన దుండగులు అమ్మవారి మూలవిరాట్‌పై ఉన్న 5.5 కేజీల వెండి, 1.5 గ్రాముల బంగారు ఆభరణాలు, హుండీ బద్దలుగొట్టి అందులోని రూ.15వేల నగదు అపహరించుకెళ్లారు. మంగళవారం ఉదయం అర్చకుడు ఆలయానికి వెళ్లిన సమయంలో చోరీ ఉదంతం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న గ్రామస్తులు, పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సురేష్ బాబు తెలిపారు.

జూదరుల అరెస్ట్

రొళ్ల: మండలంలోని గొట్టుగుర్కి సమీపంలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేసి, రూ.5,600 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్ఐ మధురామచంద్రుడు తెలిపారు.

నూతన సాంకేతికతను అందించండి

● ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ శారదా జయలక్ష్మీదేవి




పంటల సాగు పుస్తకాలు విడుదల చేస్తున్న వీసీ డాక్టర్ శారదాలక్ష్మీదేవి, శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం: వ్యవసాయంలో నూతన సాంకేతికత అందుబాటులోకి వచ్చినప్పుడే మెరుగైన దిగుబడులు సాధ్యమవుతాయని, ఈ క్రమంలో రైతులకు నూతన సాంకేతికతను అందించేందుకు కృషి చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి పిలుపునిచ్చారు. బీకేఎస్ మండలం రేకులకుంటలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధనా స్థానంలో మంగళవారం నిర్వహించిన కిసాన్‌మేళాకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. తరచూ ఒకే రకమైన పంటను పండించకుండా చిరుధాన్యాల సాగు చేపడితే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. ప్రస్తుతంమార్కెట్‌లో చిరుధాన్యాల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణతో మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. ఎంపీపీ సునీత మాట్లాడుతూ... రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని సుసంపన్నం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పంటల సాగుపై శాస్త్రవేత్తలు రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుబ్బిరామిరెడ్డి, పాలక మండలి సభ్యులు డాక్టర్ మల్లికార్జునరెడ్డి, డాక్టర్ మురళీధర్‌రెడ్డి, డాక్టర్ పద్మలత, సంధ్యాల సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఆలుమూరు సుబ్బారెడ్డి, కృష్ణమూర్తి, రేకులకుంట పరిశోధనాస్థానం అధిపతి డాక్టర్ సహదేవరెడ్డి, వైస్ ఎంపీపీ జయలక్ష్మి, వైపీ మల్లారెడ్డి, రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మల్లేశ్వరి, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రామసుబ్బయ్య, రేకులకుంట, రెడ్డిపల్లి పరిశోధనాస్థానాల శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

పెన్షన్ సాధనకు ఉద్యమ బాట

● ఎస్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి రాఘవయ్య



మాట్లాడుతున్న రాఘవయ్య

గుంతకల్లు: పెన్షన్ సాధన కోసం ఉద్యమ బాట చేపట్టేందుకు సిద్ధం కావాలని రైల్వే ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్, ఎస్ఎఫ్ఐఆర్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య పిలుపునిచ్చారు. స్థానిక రైల్వే కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం జరిగిన ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కౌన్సిల్ సమావేశానికి సంఘ్ జోనల్ అధ్యక్షుడు ఎం.భరణీ భానుప్రసాద్‌తో కలసి వారు ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఇప్పటికే అనేక ఉద్యమాలు చేసినట్లు గుర్తు చేశారు. అయినా కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకుండా పోయిందని, ఈ క్రమంలో ఉద్యమ కార్యాచరణకు సిద్ధం కావాలన్నారు. కొత్త పోస్టుల భర్తీలో రైల్వే యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఉద్యోగులపై పని భారం పెరిగిపోతోందన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో గుంతకల్లు డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు, కె.ప్రభాకర్, నాయకులు మల్లికార్జున, వివిధ బ్రాంచ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

పుట్టపర్తి టౌన్: అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్టీసీ డ్రైవర్లకు డీపీటీఓ మదుసూదన్ సూచించారు. బుధవారం డ్రైవర్స్ డేని పురస్కరించుకుని ముద్రించిన ఫ్లెక్సీని మంగళవారం ఆయన ఆవిష్కరించి, మాట్లాడారు. జిల్లాలోని అన్ని డిపోల్లో బుధవారం డ్రైవర్స్ డే జరుపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్లతో పాటు పలువురు డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోండి



ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్న దృశ్యం

యల్లనూరు: వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇన్‌చార్జి సచింద్రకుమార్ పట్నాయక్ పిలుపునిచ్చారు. యల్లనూరు మండలం బుక్కాపురంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక వైద్యురాలు కీర్తన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సచింద్రకుమార్ పట్నాయక్ హాజరై మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ కార్డును పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగాదేవి, డీఎల్‌డీఓ ఓబులమ్మ, తహసీల్దారు సుమతి, ఎంపీడీఓ వీర్రాజు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి, ఏపీఓ షబ్బీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.